# ప్రవక్త మూసా అలైహిస్సలాం

[తెలుగు – Telugu –تلغو]

షేఖ్ ముహమ్మద్ ఇబ్నె ఇబ్రాహీమ్ అల్ తువైజ్రీ

అనువాదం: ముహమ్మద్ కరీముల్లాహ్

రివ్యూ : షేఖ్ నజీర్ అహ్మద్

2012 - 1433

IslamHouse.com

# نبذة عن موسى عليه السلام

« باللغة تلغو »

فضيلة الشيخ محمد بن إبراهيم التويجري

ترجمة:محمد كريم الله

مراجعة:شيخ نذير أحمد

2012 - 1433

IslamHouse.com

# ప్రవక్త మూసా అలైహిస్సలాం

**మూసా (మోసెస్) అలైహిస్సలాంగురించిక్లుప్తంగావివరించగలరా ?**

**అల్హందులిల్లాహ్ –**
**సకలస్తోత్రములుమరియుకృతజ్ఞతలుఅల్లాహ్కే .**

- **మూసా ఇబ్నె ఇమ్రాన్ (అలైహిస్సలాం) వైపునకు అల్లాహ్ దివ్యవాణి అవతరింపజేసినాడు మరియు కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించమనే పిలుపునివ్వడానికి ఆయనను ఇస్రాయీల్ సంతతి వారి వద్దకు పంపినాడు. దీని గురించిన అల్లాహ్ వచనాలు :**

**"మేము మూసాకు మా సూచనలిచ్చి పంపుతూ ఇలా ఆదేశించాము: "నువ్వు నీ జాతి వారిని అంధకారాల నుండి వెలికి తీసి వెలుగులోనికి తీసుకురా. అల్లాహ్ యొక్క మహోపకారాలను వారికి జ్ఞాపకం చేయి"**

[14:5– ఖుర్ఆన్ ఆయతు భావానువాదం]

- మూసా (అలైహిస్సలాం)ను ఫిరౌను వద్దకు 'అల్లాహ్ ను మాత్రమే ఆరాధించమని' ఆహ్వానించేందుకు పంపదలిచినపుడు, ఆయన విన్నపాన్ని ఆమోదిస్తూ, ఆయన సోదరుడైన హారూన్ (అలైహిస్సలాం)ను ఆయనకు సహాయకుడిగా చేసి, ఆయనతో పంపినాడు:

"ఇంకా మా ప్రత్యేక కృపతో అతని సోదరుడైన హారూనును ప్రవక్త చేసి, అతనికి (సహాయకునిగా) ఇచ్చాము "[19:53 - ఖుర్ఆన్ ఆయతు భావానువాదం]

- ఆ కాలంలో ఇస్రాయీల్ సంతతివారు ఫిరౌను పరిపాలనలో, ఈజిప్టు దేశంలో నివసించేవారు. ఫిరౌను వారిని బానిసలుగా చేసి, అణిచివేసినాడు. వారి ఆడసంతానాన్ని బ్రతకనిచ్చేవాడు మరియు వారి మగసంతానాన్ని చంపివేసేవాడు:

"...వారిలో ఒక వర్గం వారిని మరీ బలహీనుల్ని చేసేశాడు. వారి మగ పిల్లలను చంపేసి, వారి ఆడపిల్లల్ని మాత్రం బ్రతకనిచ్చేవాడు. నిశ్చయంగా వాడు కల్లోలాల్ని రేకెత్తించినవారి కోవకు చెందిన వాడు"[28:4 - ఖుర్ఆన్ ఆయతు భావానువాదం ]

- అపుడు మూసా (అలైహిస్సలాం) ఈజిప్టులో ఇస్రాయీల్ సంతతిలో జన్మించినారు. ఫిరౌను ఇంటిలో ఆయన పెంపకం జరగాలని అల్లాహ్ నిర్ణయించినాడు. ఫిరౌను రాజభటుల హత్యాకాండ నుండి ఎలాగైనా తన మగబిడ్డను కాపాడాలని ఆయన తల్లి భావించింది. అపుడు అల్లాహ్ ప్రేరణతో, ఆ పసిబాలుడిని ఒక పెట్టెలో పెట్టి, నదిలో వదిలి వేసింది. అయితే అల్లాహ్ ఆజ్ఞతో ఆ పెట్టె రాజప్రసాదంలో పారే నది పాయలో ప్రవహించే, ఫిరౌను కుటుంబం చేతికి చిక్కింది. ఫిరౌను భార్య అయిన ఆసియా ఆ పసిబిడ్డను చూసి చాలా ఆనందించింది మరియు ఆ పసిబాలుడిని చంపవద్దని రాజభటులను ఆపింది...ఆయన యుక్తవయస్సుకు చేరుకున్నపుడు, అల్లాహ్ ఆయనకు వివేకాన్ని మరియు సత్య ధర్మజ్ఞానాన్ని ప్రసాదించినాడు. (28:14 తఫ్సీర్)

- ఒకరోజు శత్రువు నుండి కాపాడమని ఇస్రాయీలు సంతతికి చెందిన ఒక వ్యక్తి మూసా (అలైహిస్సలాం) ను వేడుకున్నాడు. మూసా అలైహిస్సలాం ఒక్క పిడగుద్దు గుద్దగా, ఆ దౌర్జన్యపరుడు ప్రాణాలు కోల్పోయాడు. (28:15 - తఫ్సీర్ ). అపుడు మూసా అలైహిస్సలాం చేసిన హత్యకు పశ్చాత్తాప

పడుతూ, తన ప్రభువును క్షమాభిక్ష ప్రసాదించమని వేడుకున్నాడు. తర్వాత రాజశాసనానికి భయపడి, ఏమి జరగనున్నదో అని గాభరా పడసాగాడు. (28:18 - తఫ్సీర్ ). మరుసటి రోజు, మరొక వ్యక్తి అతడి శత్రువుతో పోరాడటం ఆయన చూసినారు. అతడు కూడా తన శత్రువు నుండి కాపాడమని మూసా అలైహిస్సలాంను కోరగా, మూసా అలైహిస్సలాంకు కోపం వచ్చింది. ఆయన కోపాన్ని చూస్తూ ఆ దౌర్జన్యపరుడు తనను కూడా ఆయన చంపివేస్తాడని భావించి, ఆయనతో ఇలా పలికినాడు:

"మూసా 'ఏమిటీ, నీవు నిన్న ఒక వ్యక్తిని చంపినట్లుగా నన్ను కూడా చంపాలని చూస్తున్నావా?'"

[28:19 - ఖుర్ఆన్ ఆయతు భావానువాదం ]

- ఆ దౌర్జన్యపరుడు ఫిరౌను మనుషులకు ఈ సమాచారాన్ని అందజేసినాడు. అపుడు వారు మరణశిక్ష విధించడం కోసం మూసా అలైహిస్సలాం గురించి వెదకడం మొదలు పెట్టారు. అపుడు రాజదర్బారులోని ఒక సజ్జనుడు మూసా అలైహిస్సలాం వద్దకు వచ్చి, ఆయనకు విరుద్ధంగా వారేమి పన్నాగం పన్ను

తున్నారో ఆయనకు తెలిపినాడు. ఆయనను ఈజిప్టు వదిలిపెట్టి ఎక్కడికైనా వెళ్ళిపోమని సలహా ఇచ్చినాడు:

"అపుడు మూసా, భయపడుతూనే, (అటూ ఇటూ) చూసుకుంటూ అక్కణ్ణుంచి బయటపడ్డాడు. ఇలా వేడుకోసాగాడు: 'నా ప్రభూ! నన్ను దుర్మార్గ జనుల చెర నుండి కాపాడు!'"[28:21 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- అపుడు మూసా అలైహిస్సలాం మద్యన్ ప్రాంతం వైపుకు ప్రయాణించారు. ఎనిమిది సంవత్సరాలు అతని దగ్గరే పని చేసే షరతుకు అంగీకరించి, ఆయన ఒక గౌరవనీయుడైన వృద్ధుని కుమార్తెను పెళ్ళాడారు. ఒప్పందం చేసిన కాలం గడిచిన తర్వాత, మూసా అలైహిస్సలాం తన భార్యతో ఈజిప్టుకు తిరుగు ప్రయాణం మొదలు పెట్టారు. అత్తూర్ పర్వతం వద్దకు చేరుకున్న తర్వాత, ఆయనను ఒంటరిగా తన వద్దకు పిలిచి, ప్రవక్తత్వంతో సత్కరించాలని, ఆయనతో మాట్లాడాలని అల్లాహ్ తలిచినాడు. అందువలన మూసా అలైహిస్సలాం దారి తప్పి, అటూఇటూ చూడసాగాడు. దూరంగా ఆయనకు ఒక మంటలాంటి వెలుగు కనబడింది ....

"అతను నిప్పును చూసినపుడు తన ఇంటివారితో : 'కాస్సేపు ఆగండి! నాకు నిప్పు కనిపించింది. వీలైతే కొంత నిప్పును అందులో నుంచి మీకోసం తెస్తాను లేదా (కనీసం) ఆ మంట ఉన్న చోటునుంచి దారినయినా కనుగొంటాను' అని అన్నాడు.

తీరా అతను అక్కడకు చేరుకోగానే, ఈ పిలుపు వచ్చింది : 'ఓ మూసా! నేనే నీ ప్రభువును. నువ్వు నీ చెప్పులు విడువు. ఎందుకంటే (ఇపుడు) నువ్వు పవిత్రమైన తువా లోయలో ఉన్నావు. నేను నిన్ను ఎన్నుకున్నాను. ఇపుడు వహీ ద్వారా అందజేయబడేదంతా శ్రద్ధగా విను –'నిశ్చయంగా నేనే అల్లాహ్ ను. నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు. కాబట్టి, నువ్వు నన్నే ఆరాధించు. నన్ను జ్ఞాపకం చేయటానికి నమాజును నెలకొల్పు. ప్రళయ ఘడియ రావటం తథ్యం. ప్రతి వ్యక్తి తన కృషికి తగ్గ ప్రతిఫలం పొందటానికి ఆ సమయాన్ని నేను గోప్యంగా ఉంచదలిచాను.'"[20:10-15 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- తర్వాత అల్లాహ్ ఆయనకు కొన్ని మహిమలు చూపాడు. ఆయన చేతికర్రను విసిరి వేయమని ఆజ్ఞాపించగా, అది పాముగా మారిపోయింది. ఆయన చేతిని తన జేబులో పెట్టి,

బయటికి తీయగా అది కాంతితో మెరిసిపోసాగింది. ఈ రెండు మహిమలతో ఫిరౌను వద్దకు వెళ్ళమని అల్లాహ్ ఆయనను ఆదేశించినాడు. ఆ అద్భుతాల కారణంగా అల్లాహ్ కు విధేయుడిగా మారే మరియు అల్లాహ్ కు భయపడే అవకాశం ఫిరౌనుకు ఇవ్వబడింది. ఎందుకంటే అతడు దౌర్జన్యంలో మరియు అరాచకంలో మొత్తం హద్దులన్నింటినీ దాటిపోయాడు. ఆ తర్వాత ఆయన సోదరుడు హారూన్ అలైహిస్సలాంను కూడా ప్రవక్తగా చేసి, అల్లాహ్ ఆయనతో పంపినాడు:

“ ‘మీరిద్దరూ ఫిరౌను వద్దకు వెళ్ళండి. వాడు మరీ బరితెగించి పోయాడు. వాడితో కాస్త మృదువుగా మాట్లాడండి – బహుశా వాడు అర్థం చేసుకో వచ్చు లేదా భయపడవచ్చు.’

అపుడు వారిద్దరూ ఇలా అన్నారు : ‘మా ప్రభూ ! వాడు మాపై దౌర్జన్యానికి పాల్పడతాడేమోననీ లేదా (తలబిరుసుతనంతో) హద్దుమీరి పోతాడేమోనని మాకు భయంగా ఉంది.’

దానికి ఆయన (అల్లాహ్) ఇలా అన్నాడు : ‘మీరు ఏ మాత్రం భయపడకండి. నేను మీతోనే ఉన్నాను. అంతా వింటూ, చూస్తూ ఉంటాను. మీరు అతని దగ్గరకు వెళ్ళి ఇలా అనండి :

“నిశ్చయంగా, మేము నీ ప్రభువు తరఫున పంపబడిన సందేశహరులము. నువ్వు ఇస్రాయీలు సంతతి వారిని మా వెంట పంపించు. వారిని పీడించకు. మేము నీ ప్రభువు తరఫున నీ వద్దకు సూచనను తెచ్చాము. సన్మార్గాన్ని అనుసరించిన వానికి మాత్రమే శాంతి ఉంది !”””[20:43-47 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- మూసా మరియు హారూన్ (అలైహిస్సలాం)లుఫిరౌను వద్దకు వెళ్ళారు మరియు దివ్యసందేశాన్ని అందజేశారు. అపుడు ఫిరౌను మూసా అలైహిస్సలాంను ఇలా ప్రశ్నించాడు:

“ఫిరౌను ఇలా ప్రశ్నించాడు : ‘ఇంతకీ సకల లోకాల ప్రభువు అంటే ఏమిటి?’

మూసా ఇలా జవాబిచ్చాడు : ‘మీరు నమ్మగలవారే అయితే వినండి, ఆయన ఆకాశాలకూ, భూమికీ, వాటి మధ్య నున్న సమస్తానికీ ప్రభువు ’”[26:23-24 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- తర్వాత 'తను పలుకున్నది సత్యమేనని నిరూపించే ఋజువు చూపమని' ఫిరౌను మూసా అలైహిస్సలాంను అడిగినాడు:

  "దానికి ఫిరౌను ఇలా అన్నాడు : 'ఒకవేళ నువ్వు ఏదన్నా మహిమను తెచ్చివుంటే, నీ వాదనలో నువ్వు సత్యవంతుడివే అయితే, దాన్ని ప్రదర్శించు.'

  అపుడు మూసా తన చేతికర్రను పడవేశాడు. తక్షణం అది స్పష్టమైన సర్పంగా మారిపోయింది!

  తర్వాత అతను తన చేతిని బయటికి తీయగా, అది ధగధగా మెరిసిపోతూ ప్రేక్షకులకు కనబడింది."[7:106-108 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఫిరౌను మరియు అతని ప్రజలు అది చూసి, మూసా అలైహిస్సలాం మాయాజాలం చేస్తున్నారని ఆరోపించారు. అక్కడి మాంత్రికులందరినీ వారు జమ చేసి, మూసా అలైహిస్సలాంను ఓడిస్తే వారికి గొప్ప బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఆ తర్వాత పండుగ రోజున ప్రజలందరినీ

జమచేసారు. అపుడు ఆ మంత్రగాళ్ళు తమ చేతులలోని కర్రలను మరియు త్రాళ్ళను విసిరి వేసారు,

**“…అపుడు ఆ మాంత్రికులు (త్రాళ్ళను) పడవేసి ప్రజలకు కనికట్టు చేసారు. వారందరినీ భీతావహ స్థితికి లోను చేస్తూ, ఓ పెద్ద మాయాజాల్ని ప్రదర్శించారు** ”[7:116 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- అపుడు అల్లాహ్ మూసా అలైహిస్సలాంకు సహాయమందించినాడు. మరియు ఆ మాంత్రికుల మాయలను పనికిరాకుండా చేసాడు. అది చూసి, ఆ మాంత్రికులు మూసా అలైహిస్సలాం ప్రదర్శించింది మాయాజాలం కాదనే సంగతి గ్రహించారు. అది అల్లాహ్ నుండి ప్రసాదించబడిన మహిమ అనే విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారు, సర్వలోకాల ప్రభువు అయిన అల్లాహ్ పై తమ విశ్వాసాన్ని ఇలా ప్రకటించారు:

**“అపుడు మేము మూసాను ఇలా ఆదేశించాము: ‘నీ చేతి కర్రను విసురు.’ అంతే అది వారి (కనికట్టు) మాయాజాలాన్ని మింగేసింది.**

ఈ విధంగా సత్యం తేటతెల్లమయింది. వారు చేసినదంతా అసత్యంగా మిగిలి పోయింది.

అలా వారు (ఫిరౌను వర్గం) ఓడిపోయి, పరాభవం పాలై వెనుతిరిగారు.

కానీ, మాంత్రికులు మాత్రం అల్లాహ్ కు సాష్టాంగపడిపోయారు.

వారిలా అన్నారు : 'సర్వలోకాలకూ ప్రభువు అయిన వానిని విశ్వసించాము – ఆయనే మూసా మరియు హారూనుల ప్రభువు.'"[7:117-122 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- ఆ మాంత్రికుళ్ళు అల్లాహ్ పై తమ విశ్వాసాన్ని ప్రకటించగానే, ఫిరౌను వారి చేతులను కాళ్ళను ఎదురెదురు కాళ్ళను మరియు చేతులను నరికివేసి, శిలువపైకి ఎక్కించాడు. కానీ వారు దానిని ఎంతో సహనంతో ఓర్చుకున్నారో గానీ, అతని కఠిన శిక్షలకు భయపడి వెనుదిరగి పోలేదు. అలా వారు అల్లాహ్ మార్గంలో తమ ప్రాణాలర్పించి, నిజమైన ముస్లింలుగా ఈ లోకాన్ని వీడినారు. ఆ తర్వాత మూసాల అలైహిస్సలాంను మరియు ఆయన సందేశంపై విశ్వాసాన్ని ప్రకటించి ముస్లింలుగా మారిన

ప్రజలను చంపివేయాలని అక్కడి సర్దారులు ఫిరౌనుకు సూచించారు. వెంటనే అలా చేయకపోతే రాజ్యంలో అరాచకం వ్యాపిస్తుందని హెచ్చరించారు. అపుడు ఫిరౌను రాజభటుల ముస్లింల మగబిడ్డలను చంపారు మరియు ఆడబిడ్డలను విడిచి పెట్టారు. ఈ క్లిష్టపరిస్థితులను సహనంతో ఎదుర్కోమని మూసా అలైహిస్సలాం తన అనుచరులకు బోధించారు. చివరికి ఫిరౌను విసిగిపోయి, ఇక ఎన్నటికీ మూసా అలైహిస్సలాం తన కళ్ళ ముందు కనబడకూడదని భావిస్తూ, ఆయనను చంపివేయాలని నిర్ణయించుకున్నాడు:

"ఫిరౌను ఇలా అన్నాడు : 'నన్ను వదలండి. నేను మూసాను చంపివేస్తాను. అతడు తన ప్రభువును పిలుచుకోనివ్వండి. ఇతడు మీ మతాన్ని ఎక్కడ మార్చివేస్తాడో లేక రాజ్యంలో అరాచకాన్ని ఎక్కడసృష్టిస్తాడోనని నేను భయపడుతున్నాను!'"[40:26 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- మూసా అలైహిస్సలాంను చంపివేయాలని వారు కుట్రపన్నుతుండగా, ముస్లింగా మారి ఆయనపై తన విశ్వాసాన్ని దాచి ఉంచిన ఫిరౌను దర్బారులోని ఒక వ్యక్తి,

ఆయనను రక్షించాలని నిర్ణయించుకుని, రాజదర్బారులో ఇలా పలికాడు, "ఒకవేళ ఆయనే (మూసా అలైహిస్సలాంయే) గనుక అబద్ధం చెబుతున్నట్లయితే, ఆయన మనల్ని ఏ హానీ కలుగజేయలేడు. కానీ, ఒకవేళ ఆయనే (మూసా అలైహిస్సలాంయే) గనుక సత్యం పలుకుతున్నట్లయితే, ఆయన హెచ్చరిస్తున్న ఆపద మీమీద వచ్చి పడతుంది. " ఆ వ్యక్తి ఫిరౌనుకు మరియు అతడి ప్రజలకు ఎంతగా చెప్పినా, వారు అతని మాటలు వినక పెడచెవిన పెట్టారు:

"... దానికి ఫిరౌను ఇలా అన్నాడు : 'నేను చూసేదే మీకు చెబుతున్నాను. సక్రమమైన మార్గం వైపుకే మీకు దారి చూపుతున్నాను!'"[40:29 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఫిరౌను మరియు అతని ప్రజలను మూసా అలైహిస్సలాం మంచి పద్ధతిలో అల్లాహ్ వైపు పిలవటం కొనసాగించినారు. అయితే అది వారిని భూమిపై విర్రవీగడం, విశ్వాసులను హింసించడం మరియు అణగద్రొక్కడంలో మరింతగా ముందుకు తీసుకుపోయింది.అందుకని మూసా అలైహిస్సలాం వారికి విరుద్ధంగా అల్లాహ్ ను ప్రార్థించగా, అల్లాహ్ వారిని

కరువుకాటకాలకు గురిచేసాడు మరియు పంటలు పండకుండా చేసాడు–ఆ కష్టాల కారణంగానైనా వారు సన్మార్గంలోనికి వస్తారేమోనని. కానీ వారిలో మార్పు రాలేదు. మరింతగా తమ అరాచకాలను తీవ్రం చేసారు. అపుడు అల్లాహ్ వారిని రకరకాల ఆపదలకు గురి చేసాడు – తద్వారా గానైనా వారు సత్యాన్ని గ్రహిస్తారేమోనని:

"వారు మూసాతో ఇలా అన్నారు : 'నీవు మాపై మంత్రప్రయోగం చేయడానికి ఎటువంటి (అద్భుత) సూచనను తెచ్చినా మేము నీ మాటను నమ్మము గాక నమ్మము.'

ఆ తరువాత మేము వారిపై తుఫానును, మిడతల దండును పంపాము. ధాన్యపు పురుగులను, కప్పల రక్తాన్నీ వదిలాము. వాస్తవానికి ఇవన్నీ స్పష్టమయిన మహిమలు. అయినప్పటికీ వారు అహంకారాన్ని చూపారు. అసలు విషయం ఏమిటంటే వారు దుష్టులు. '"[7:132-133 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఎప్పుడైతే ఫిరౌను ఆగడాలు మితిమీరిపోయాయో, అక్కడి నుండి వేరే చోటికి వలస వెళ్ళమనే దివ్యాదేశం వచ్చింది. ఇస్రాయీలు

సంతతిని వెంటబెట్టుకుని ఈజిప్టు దేశాన్ని రహస్యంగా విడిచి పెట్టమని అల్లాహ్ మూసా అలైహిస్సలాంను ఆదేశించారు. ఈ సమాచారం అందిన వెంటనే ఫిరౌను పెద్ద సైన్యాన్ని సిద్ధం చేసి, ఫలస్తీనా చేరుకోక ముందే మూసా అలైహిస్సలాంను మరియు ఆయన ప్రజలను పట్టుకోవాలని నిర్ణయించినాడు. ఫిరౌను మరియు అతని సైన్యం తమ వెనుక పళ్ళుఫలాల తోటలు మరియు సంపదనంతటినీ వదిలి, వారిని వెంటాడుతూ ముందుకు పోయారు. సూర్యుడు ఉదయిస్తున్న సమయంలో మూసా అలైహిస్సలాం మరియు ఆయన ప్రజలను వారు ఎర్రసముద్రపు ఒడ్డున కనుగొన్నారు. అల్లాహ్ మూసా అలైహిస్సలాం మరియు ఆయన ప్రజలను కాపాడి, ఫిరౌను మరియు అతడి ప్రజలను నీట ముంచి వేసినాడు:

"మేము మూసాకు ఇలా వహీ పంపాము : 'రాత్రికి రాత్రే నా దాసులను తీసుకుని వెళ్ళిపో. మీరంతా వెంబడించబడతారు.'

ఫిరౌను అన్ని పట్టణాలకూ తన వార్తాహరులను పంపించాడు.

ఇంకా ఫిరౌను తన ప్రజలను ఇలా రెచ్చగొట్టాడు : 'చూడబోతే వాళ్ళు (ఇస్రాయీలు సంతతివారు) అతి కొద్దిమంది మాత్రమే.

కానీ వాళ్ళు మమ్మల్ని ఆగ్రహోదగ్రుల్ని చేస్తున్నారు. యదార్థానికి మా సమూహం సదా అప్రమత్తంగా ఉండేది'

ఎట్టకేలకు మేము వాళ్ళను తోటల నుండి, చెలమల నుండి బైటికి లాగాము. ధనాగారాల నుండి గౌరవప్రదమైన స్థానాల నుండీ. ఈ విధంగా జరిగింది. మరి మేము ఈ వస్తువులకు ఇస్రాయీలు సంతతి వారిని వారసులుగా చేసాము. సూర్యోదయమవగానే వారు (ఫిరౌను వర్గం) ఇస్రాయీల్ జాతిని వెంబడించ సాగారు. ఇరుపక్షాల వారు పరస్పరం ఒకరినొకరు చూడగానే, మూసా సహచరులు ఆందోళనతో ఇలా అన్నారు : 'ఇక మనం పట్టుబడిపోయినట్లే.'

అపుడు మూసా వారితో ఇలా అన్నాడు : 'అలా ఎంతమాత్రం జరగదు. నా ప్రభువు నాకు తోడుగా ఉన్నాడు. ఆయన నాకు తప్పకుండా దారి చూపుతాడు.'

అపుడు మేము మూసాకు ఇలా వహీ పంపాము: 'నీ చేతి కర్రతో సముద్రాన్ని కొట్టు.' అంతే, హఠాత్తుగా సముద్రం చీలి పోయింది. దారికి ఇరువైపులా నీరు పెద్ద పర్వతాల వలే నిలిచి పోయింది.

తర్వాత మేము ఆ స్థలానికి దగ్గరగా రెండో సమూహాన్ని రానిచ్చాము.

మూసా మరియు అతని వెంటనున్న వాని సహచరులనందరినీ కాపాడాము.

ఇతరుల నందరినీ ముంచివేశాము.

నిశ్చయంగా, ఇందులో గొప్ప సూచన ఉంది. (అయినప్పటికీ) వారిలో అత్యధికులు విశ్వసించేవారు కారు.

నిస్సందేహంగా నీ ప్రభువు శక్తిశాలి, దయాశీలి. "[ 26:52-68 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఆ విధంగా ఫిరౌను మరియు అతడి సైన్యం నాశనం చేయబడింది. అయితే నీట మునిగి పోతున్నపుడు ఫిరౌను సత్యాన్ని గ్రహించి, అల్లాహ్ ను విశ్వసిస్తున్నట్లుగా గొంతెత్తి పలికినాడు. కానీ అది అతడికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేక పోయింది. అతడి తర్వాత రాబోయే తరాలకు గుణపాఠంగా అల్లాహ్ అతడి మృతదేహాన్ని భద్రపరిచాడు. ఇహలోకంలో ఫిరౌను మరియు అతడి ప్రజలకు వేయబడిన శిక్ష నీటిలో

ముంచబడటం. పరలోకంలో వారి కొరకు బాధాకరమైన శిక్ష వేచి ఉన్నది:

"...ఫిరౌను వర్గంపై భయంకరమైన ఆపద విరుచుకు పడింది.

అగ్ని – దాని ఎదుట వారు ప్రతి ఉదయమూ, సాయంత్రమూ రప్పించబడుతుంటారు. మరి ప్రళయం సంభవించిన నాడు, 'ఫిరౌను వర్గాన్ని దుర్భరమైన శిక్షలో పడవేయండి ' అని సెలవీయబడుతుంది!'"[40:45-46 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఇస్రాయీల్ సంతతివారు మూసా అలైహిస్సలాం చూపిన మహిమలను కళ్ళారా చూసారు. వాటిలో చివరిది నీట మునిగిపోకుండా తాము కాపాడబడటం మరియు తమ శత్రువు నీటిలో ముంచబడటం. వాటి మనస్సులలో నుండి విగ్రహారాధనను పూర్తిగా రూపుమాపటానికి ఈ మహిమలు చాలు. కానీ, కొంతకాలం తర్వాత వారు మరలా విగ్రహారాధన వైపుకు మరలినారు. వారిని వాపసు తీసుకు వచ్చి, మరలా కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించేలా చేయడానికి మూసా అలైహిస్సలాం ఎంతో కష్టపడవలసి వచ్చింది. ఉదాహరణకు:

నీటి ప్రవాహాన్ని దాటి ముందుకు ప్రయాణిస్తున్నపుడు, విగ్రహారాధనలో మునిగి ఉన్న కొంతమంది ప్రజలు వారి కంటబడినారు. వారి వలే తాము కూడా ఆరాధించబడానికి తమకూ ఒక విగ్రహాన్ని ఇవ్వమని వారు మూసా అలైహిస్సలాంను అడుగగా, ఆయనిలా బదులిచ్చారు:

" 'మేము ఇస్రాయీలు సంతతి వారిని సముద్రం దాటించాము. వారు సాగిపోతున్న దారిలో, తమ విగ్రహాలను అంటి పెట్టుకుని ఉన్న ఒక జాతి ప్రజలు వారికి కనిపించారు. 'ఓ మూసా! వీళ్ళకు ఈ ఆరాధ్యదైవాలు ఉన్నట్లు మాక్కూడా ఒక దేవుణ్ణి చేసిపెట్టవా' అని వారు మూసాను కోరారు. దానికి మూసా 'నిజంగానే మీరు మూర్ఖజనులు' అన్నాడు. ఇంకా ఇలా అన్నాడు, 'నిశ్చయంగా వీళ్ళు ఏ పనిలో నిమగ్నులై ఉన్నారో అది నాశనం చేయబడుతుంది. వీళ్ళు చేస్తున్న ఈ పని ఒక మిథ్య '. ఇంకా మూసా వారితో ఇలా అన్నాడు, 'ఏమిటీ, అల్లాహ్ ను కాదని నేను మీకోసం మరో ఆరాధ్య దైవాన్ని అన్వేషించాలా ? మరి చూడబోతే ఆయన మీకు సమస్త లోకవాసులపై ప్రాధాన్యతను ఇచ్చి ఉన్నాడు '"[7:138-140 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

ఇస్రాయీల్ సంతతివారు పవిత్రభూమి (ఫలస్తీనా) వైపుకు సాగిపోయారు. దారిలో వారికి దాహం వేయగా, నీళ్ళు కావాలని మూసా అలైహిస్సలాంను అడిగారు. అపుడు మూసా అలైహిస్సలాం అల్లాహ్ ను ప్రార్థించగా, అల్లాహ్ ఆయన మొరను ఆలకించాడు:

“మేము వారిని పన్నెండు తెగలుగా విభజించి, వేర్వేరు సమూహాలుగా చేశాము. మూసా జాతి వారు అతన్ని నీళ్ళు అడిగినపుడు,మేము అతనితో ఇలా అన్నాము : ‘నీ చేతి కర్రను ఫలానా రాతిపై కొట్టు.’ అంతే. ఆ రాతి బండ నుండి పన్నెండు ఊటలు చిమ్ముకున్నాయి. ప్రతి తెగవారూ తాము నీళ్ళు త్రాగవలసిన చోటును తెలుసుకున్నారు. ”[7:160 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

ఇంకా, తమ ప్రయాణంలో వారు ముందుకు సాగుతూ సూర్యుడి తీక్షణమైన వేడి నుండి కాపాడమని మరియు తమ ఆకలిబాధను దూరం చేయమని అడిగినారు. అపుడు మూసా అలైహిస్సలాం అల్లాహ్ ను ప్రార్థించగా, అల్లాహ్ వారిపై మబ్బులు పంపి నీడను కలుగజేసినాడు మరియు తినటానికి మంచి ఆహారాన్ని ప్రసాదించినాడు. అయితే, వారు అల్లాహ్ కు

కృతజ్ఞత చూపడానికి బదులు, తినడానికి మరేదో కావాలని ఒత్తిడి చేసారు.

"“... మేము వారిపై మబ్బుల ద్వారా నీడను కల్పించాము. వారిపై 'మన్న సల్వాలను' ఆహారంగా దించాము. 'మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి' అని చెప్పాము. అయితే వారు (కృతఘ్నతకు పాల్పడి) మాకు చేకూర్చిన నష్టం ఏమీ లేదు. వారు తమ స్వయానికే నష్టం చేకూర్చుకునేవారు."[7:160 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

అపుడు వారిలా ఆరోపించారు:

(గుర్తుకుతెచ్చుకోండి )
మీరిలాఅన్నారు “ఓమూసా !ఒకేరకమైనఆహారాన్నిమేముఇక ఎన్నటికీసహించలేము .
కనుకభూమినుండిఉత్పత్తిఅయ్యేవాటిలోఆకుకూరలు , దోసకాయలు , గోధుమలు - అల్లం, పప్పదినుసులుమరియుఉల్లిపాయలుమాకొరకుపండింపజే

**యమనినీప్రభువునుప్రార్థించు** ."[2:61 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

ఇస్రాయీలు సంతతి కొరకు ధర్మాదేశాలు మరియు నిషేధాజ్ఞలతో కూడిన ఒక దివ్యగ్రంథాన్ని పంపుతానని అల్లాహ్ మూసా అలైహిస్సలాంకు వాగ్దానం చేసినాడు. ఫిరౌను నీట మునిగిన తర్వాత మూసా అలైహిస్సలాం తన ప్రభువైన అల్లాహ్ ను ఆ గ్రంథాన్ని పంపమని కోరినారు. అపుడు అల్లాహ్ ఆయనను నలుబది రోజులు ఉపవాసం పాటించమని ఆదేశించినాడు. తన సోదరుడైన హారూన్ అలైహిస్సలాంకు తన ప్రజల బాధ్యత అప్పగించి, వారికి నాయకుడిగా చేసి, ఆయన నలుబది దినాలు ఉపవాసం పాటించారు. అపుడు సినాయ్ లోని అత్తూర్ పర్వతంపై అల్లాహ్ ఆయనకు తౌరాతు గ్రంథాన్ని ప్రసాదించాడు. దానిలో అన్ని విషయాలు వివరించబడినాయి. ఈలోగా అస్సామిరీ అనే బంగారపు పని చేసే వ్యక్తి ఇస్రాయీల్ సంతతి ప్రజల బంగారు ఆభరణాలను కరిగించి, ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారు చేసాడు. తర్వాత 'ఇదే మీ దైవం మరియు మూసా యొక్క దైవమూను ' అని వారితో అన్నాడు. తౌరాతు

గ్రంథంతో మరలి వచ్చిన మూసా అలైహిస్సలాంకు తన ప్రజలు ఆ బంగారు ఆవుదూడ విగ్రహాన్ని పూజించడం కనబడింది.

“ఆ తరువాత అతను (కరిగించి నగలతో) ప్రజలకు ఒక ఆవుదూడ విగ్రహాన్ని చేసి పెట్టాడు. అందులో నుంచి (అంబా అనే) శబ్దం వినవచ్చేది. దాన్ని చూసి,అతడు వారితో ఇలా పలికాడు: 'ఇదే మీకూ, మూసాకూ ఆరాధ్యదైవం. కాకపోతే అతను (మూసా) మరచిపోయాడు.'

ఏమిటీ, అది వారు అడిగిన దానికి సమాధానం ఇవ్వజాలదనీ, తమకు ఎలాంటి కీడుగానీ, మేలుగానీ చేయలేదన్న సంగతిని వాళ్ళు గ్రహించడం లేదా?

అంతకు ముందే హారూను (అలైహిస్సలాం) వారికి ఇలా బోధించాడు: 'ఓ నా జాతి జనువారా ! ఈ ఆవుదూడ ద్వారా మీకు సంకటస్థితిలో పడ్డారు. యదార్థానికి మీ నిజ ప్రభువు మాత్రం కరుణామయుడైన అల్లాహ్ యే. కాబట్టి మీరందరూ నన్ను అనుసరించండి. నేను చెప్పినట్లు నమ్మి నడవండి.'

**దానికి వారిలా జవాబిచ్చారు : 'మూసా తిరిగి వచ్చే వరకు మేము దీన్ని పూజిస్తూ ఉంటాము.** '"[20:88-91 - **ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం**]

మరలి వచ్చిన మూసా అలైహిస్సలాంకు తన ప్రజలు విగ్రహారాధన మొదలు పెట్టడం చూడగానే వారిపై చాలా కోపం వచ్చింది. చీవాట్లు పెట్టారు మరియు సత్యాన్ని మరలా వివరించారు. ఆ తర్వాత ఆ బంగారు ఆవుదూడ విగ్రహాన్ని కాల్చి, సముద్రంలో విసిరివేశారు. దేనిని ముట్టుకున్నా నొప్పి కలిగేలా అస్సామిరీకి శిక్ష విధించారు.

తాము చేసిన విగ్రహారాధనకు ఇస్రాయీలు సంతతి ప్రజలు పశ్చాత్తాప బడినారు. వారిలో నుండి మూసా అలైహిస్సలాం డెబ్బై మంది పురుషులను ఎంచుకున్నారు. అల్లాహ్ ను ఆరాధించేందుకు మరియు తమ పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసేందుకు గాను వారిని వెంట తీసుకుని సినాయ్ పర్వతం వద్దకు వెళ్ళారు. అక్కడ మూసా అలైహిస్సలాంతో అల్లాహ్ మాట్లాడినాడు. అయితే వారిలోని కొందరు మూసా అలైహిస్సలాంతో మాట్లాడింది అల్లాహ్ యేనన్ సత్యాన్ని

విశ్వసించక, మూసా అలైహిస్సలాంకు అవిధేయత చూపుతూ 'మాకు నేరుగా అల్లాహ్ చూపండి' అన్నారు.

(గుర్తుకుతెచ్చుకోండి )
మీరు "ఓమూసా !అల్లాహ్ను ప్రత్యక్షంగాచూడనంతవరకుమే మునిన్నుఎన్నటికీవిశ్వసించము "అనిఅన్నప్పుడు , మీరుచూస్తుండగానేమీపైపిడుగుపడింది .అలామీరుమరణించి నతరువాతమేముమిమ్మల్నితిరిగిజీవింపజేసాము – మీరుకృతజ్ఞులవుతారని . [2:55-56 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

మూసా అలైహిస్సలాం తౌరాతుతో ఇస్రాయీల్ సంతతి ప్రజల వద్దకు మరలి వచ్చినపుడు, వారు దానిని స్వీకరించమని చెబుతూ తిరస్కరించారు. అక్కడితో ఆగక దానిలోని ధర్మాదేశాలపై ఆరోపణలు చేసారు. అపుడు మూసా అలైహిస్సలాం వారిని అల్లాహ్ శిక్షల గురించి భయపెట్టగా, వారు దానిని స్వీకరించారు:

(గుర్తుకుతెచ్చుకోండి )
మీచేతప్రమాణంచేయించునపుడుమీపైతూర్పర్వతాన్నిఎత్తిని

లిపి ( మీతో అన్నాము )
"మేము దేనినైతే మీకు ప్రసాదించామో దానిని ( తౌరాతును ) గట్టిగా పట్టుకోండి , అందులో ఉన్నదానిని జ్ఞాపకం ఉంచుకోండి . తద్వారా మీరు భయభక్తులు కలవారు కావచ్చును ."

తరువాత మీరు ( ప్రమాణం నుండి ) విముఖులై పోయారు . అల్లాహ్ యొక్క అనుగ్రహం మరియు కారుణ్యమే మీపై లేకపోయినట్లయితే,
నిశ్చయంగా మీరు నష్టపోయేవారిలో చేరిపోయేవారే .[2:63-64 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

అపుడు మూసా అలైహిస్సలాం ఇస్రాయీలు సంతతి ప్రజలను తనతో పాటు ఫలస్తీనాలోని పవిత్ర స్థలానికి రమ్మని ఆదేశించగా, వారు ఆయనతో పాటు ప్రయాణించారు. వారు అక్కడి శక్తిమంతులైన నివాసితులను చూసి భయపడి, ఆయన మాటను తిరస్కరించి ఆయనకు అవిధేయత చూపుతూ, తిరుగుబాటు చేసారు:

వారిలా అన్నారు "ఓ మూసా ! వారు అందులో ఉన్నంత వరకు, మేము ఎన్నటికీ ; అంటే అసలెన్నటికీ అందులోనికి

ప్రవేశించము. నీవూ, నీ ప్రభువూ వెళ్ళండి. వెళ్ళి, మీరద్దరే యుద్ధం చేయండి. నిశ్చయంగా మేము ఇక్కడే కూర్చుని ఉంటాము."[5:24 - ఖుర్‌ఆన్ ఆయతుల భావానువాదం ]

అపుడు మూసా అలైహిస్సలాం వారికి వ్యతిరేకంగా అల్లాహ్ ను ప్రార్థించారు. అల్లాహ్ ఆయన ప్రార్థనలను ఆలకించాడు. నలభై సంవత్సరాల వరకు ఆ పవిత్ర స్థలం వారి కొరకు నిషేధించబడిందని మరియు వారు దేశదిమ్మరులుగా తిరుగుతూ ఉంటారని అల్లాహ్ ఆయనకు తెలిపి, వారి గురించి బాధ పడవద్దని తెలిపినాడు:

అపుడు అల్లాహ్ ఇలా అన్నాడు "నిశ్చయంగా అది (ఆ పవిత్ర భూమి) వారిపై నలభై సంవత్సరాల పాటు నిషేధించబడింది. వారు భూమిపై దిక్కులేనివారై తచ్చాడుతూ ఉంటారు. ఈ ధిక్కార అవిధేయ జాతిని గురించి నీవు చింతించకు. "

మరియు వారికి ఆదము యొక్క ఇద్దరు కుమారుల సత్యపూర్వక గాథను వినిపించు. వారిద్దరూ ఖుర్బానీ సమర్పించినపుడు, వారిలో ఒకరి నుండి అది

స్వీకరించబడినది. మరొకరి నుండి స్వీకరించబడలేదు. ఆ రెండవ వాడు ఇలా అన్నాడు "నేను నిన్ను చంపుతాను." దానికి మొదటివాడు ఇలా అన్నాడు "అల్లాహ్ కేవలం తనపై భయభక్తులు గలవారి నుండే స్వీకరిస్తాడు. [5:25-26 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఇస్రాయీలు సంతతి ప్రజల అనేక ఆరోపణలను మూసా అలైహిస్సలాం ఓర్పుతో సహించారు. ఆ నలభై సంవత్సరాల కాలంలో హారూన్ అలైహిస్సలాం మరణించారు. మూసా అలైహిస్సలాం మరణించారు. ఇంకా వారిలో అనేక మంది కూడా మరణించారు. ఆ నలభై సంవత్సరాల శిక్షాకాలం పూర్తయిన తర్వాత, యూషా ఇబ్నె నూన్ (నూన్ కుమారుడైన యూషా) నాయకత్వంలో వారు పవిత్ర స్థలానికి చేరుకుని, దానిని జయించే వరకు దిగ్బంధం చేసినారు. సాష్టాంగపడుతూ ఆ నగరంలోనికి ప్రవేశించమని అల్లాహ్ వారిని ఆదేశించగా, వారు దానిని వినకుండా అల్లాహ్ కు అవిధేయత చూపారు మరియు తమ వీపులను భూమికి ఆన్చి, ప్రాకుతూ నగరంలోనికి ప్రవేశించారు.

- అల్లాహ్ ఇస్రాయీలు సంతతి ప్రజలపై అనేక అనుగ్రహాలు కురిపించాడు. వారిని ఫిరౌను బారిన నుండి కాపాడినాడు. తినటానికి మంచి ఆహారాన్ని ప్రసాదించినాడు. వారిలో నుండి అనేక మందిని ప్రవక్తలుగా మరియు రారాజులుగా చేసినాడు. ఇతర ప్రజల కంటే ఎక్కువగా వారిపై అనుగ్రహించాడు. అయితే వారు తమపై అల్లాహ్ కురిపించిన అనుగ్రహాలకు బదులుగా ఆయనకు కృతఘ్నుత చూపారు మరియు ఆ అనుగ్రహాలకు తృప్తిపడలేదు:

  (గుర్తు చేసుకోండి !) మూసా తన జాతి ప్రజలతో ఇలా అన్నపుడు "ఓ నా జాతి ప్రజలారా ! మీపై అల్లాహ్ యొక్క అనుగ్రహాన్ని గుర్తుచేసుకోండి - మీలో తన ప్రవక్తలను పుట్టించినాడు, మిమ్మల్ని రాజులుగా చేసినాడు మరియు ప్రపంచాలలో ఎవరికీ ప్రసాదించని దానిని మీకు ప్రసాదించినాడు. [5:20 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- యూదులు చెడు మాటలు పలికేవారు మరియు చెడు పనులు చేసేవారు. అందువలన అల్లాహ్ యొక్క శాపానికి మరియు ఆగ్రహానికి గురయ్యారు.

➢ అల్లాహ్ ను 'పిసినారి' అని వారు ఆరోపించారు:

**"మరియు యూదులు ఇలా అంటున్నారు "అల్లాహ్ చేయి కట్టివేయబడి ఉన్నది (విరివిగా ఖర్చుచేయకుండా)".(నిజానికి) వారి చేతులే కట్టివేయబడి ఉన్నాయి మరియు వారలా అన్న దానికి వారు శపింపబడినారు కూడా. అది కాదు, (వాస్తవానికి) ఆయన చేతులు కడు విశాలం ; ఆయన తాను తలచిన విధంగా ఖర్చు చేస్తాడు."**[5:64 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

➢ ఇలాంటి పచ్చి అబద్ధాల వలన వారు అవిశ్వాసులుగా మారిపోయారు:

**నిస్సందేహంగా వారి మాటలు అల్లాహ్ విన్నాడు, ఎవరైతే ఇలా అన్నారో "నిశ్చయంగా అల్లాహ్ ఏమీలేని వాడు (ఫకీరు) మరియు మేము అన్ని సంపదలూ గలవారము (ఘనీ)" అని.**[3:181 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

➢ అల్లాహ్ ఒక కుమారుడిని కలిగి ఉన్నాడని వారు ఆరోపించారు ; అల్లాహ్ వారిని శపించుగాక, సత్యం నుండి వారు ఎంత దూరంగా వెళ్ళిపోయారు!

**"మరియు యూదులంటున్నారు : 'ఉజైర్, అల్లాహ్ యొక్క కుమారుడు..."**[9:30 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

➢ తౌరాతు వారి వద్దకు చేరినపుడు, వారిలోని చాలా మంది దానిలోని ధర్మాదేశాలను నమ్మలేదు. అల్లాహ్ మార్గం నుండి వారు మరలిపోయారు మరియు దుష్టత్వాన్ని అనుమతించబడినదిగా తీసుకున్నారు. అందువలన అల్లాహ్ వారి పాపాలకు బదులుగా వారిని శిక్షించినాడు:

**మరి, యూదుల దౌర్జన్యం కారణంగా, (పూర్వం) వారి కొరకు ధర్మసమ్మతంగా ఉండిన పరిశుద్ధమైన వాటిని వారిపై నిషేధించినాము – (ఎందుకంటే) వారు అనేక మందిని అల్లాహ్ మార్గము (అనుసరించడం) నుండి అడ్డుకున్నందు వల్లనూ ; మరియు వాస్తవానికి వారిని వారించినప్పటికీ, వారు వడ్డీ తీసుకుంటున్నందు వల్లనూ ; మరియు ప్రజల సంపదలను అన్యాయంగా కబళిస్తున్నందు వల్లనూ.**

**వారిలోని సత్యతిరస్కారుల కొరకు అత్యంత బాధాకరమైన శిక్షను మేము తయారు చేసి ఉంచినాము.**

[4:160-161 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- వారి అసత్యాలలో ఒకటి ఏమిటంటే, వారు అల్లాహ్ యొక్క సంతానమని, వారిని అల్లాహ్ ఎంతో ఇష్టపడతాడని వాదించేవారు:

  **యూదులు మరియు క్రైస్తవులు ఇలా అంటారు "మేము అల్లాహ్ కుమారులము మరియు ఆయనకు ప్రియమైన వారము" అని.**

  **(ఓ ముహమ్మద్) వారితో ఇలా అను "మరి, అలా అయితే మీ పాపాలకు గాను మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు ? అదికాదు, వాస్తవానికి ఆయన సృష్టిలో మీరు కేవలం మానవులు మాత్రమే. ...** "[5:18 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- ఇంకా వారి అసత్యాలలో ఇవి కూడా ఉన్నాయి:

  **ఇంకావారంటారు "యూదులుగాలేదాక్రైస్తవులుగాఉన్నవారుతప్పమరెవ్వరూస్వర్గంలోకిప్రవేశించలేరు "అని.**

అదివారిఊహాజనితఆకాంక్షమాత్రమే .
వారితోఇలాఅను "దానికిమీసాక్ష్యమేమిటోతీసుకురండి –
మీరుసత్యవంతులేఅయితే "[2:111 - ఖుర్ఆన్ ఆయతుల
భావానువాదం]

- ఇంకా వారి కల్పితాలలో ఇవి కూడా ఉన్నాయి:

మరియువారు – "నరకాగ్నిమమ్మల్నితాకనేతాకదు ,
కేవలంకొన్నిరోజులకొరకుతప్ప "
అనిఅంటారు .(ఓప్రవక్తా !వారితోఇలా ) అను :
"మీరుఅల్లాహ్తోఅలావాగ్దానంతీసుకున్నారా –
అల్లాహ్తనవాగ్దానాన్నిఎన్నటికీభంగపరచకుండాఉండడానికి ?
లేదామీకుతెలియనివిషయాన్నిఅల్లాహ్కుఆపాదిస్తున్నారా ?"[
2:80 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- వారి కుట్రల మరియు వంచనల ఒక ఉపమానమేటంటే, వారు తమ కొరకు పంపబడిన 'తౌరాతు'దివ్యగ్రంథానికి తమ ఇష్టాం వచ్చినట్లుగా మార్పులు – చేర్పులు చేయడం:

యూదులైనవారిలో కొందరు, పదాలను వాటి అసలు విషయం నుండి మార్చివేస్తారు ..."[4:46 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- వారి అరాచకాలలో కొన్ని ఏమిటంటే, అల్లాహ్ యొక్క చిహ్నాలను విశ్వసించక పోవడం మరియు అన్యాయంగా ప్రవక్తలను హత్య చేయడం. అందువలన వారి పాపాల కారణంగా అల్లాహ్ వారిని కఠినంగా శిక్షిస్తాడు:

  అప్పుడు అవమానం మరియు దారిద్ర్యం వారిపై వచ్చిపడ్డాయి. వారు అల్లాహ్ ఆగ్రహానికి తమను తామే గురిచేసుకున్నారు. ఎందుకంటే వారు అల్లాహ్ ఆయతులను తిరస్కరించేవారు మరియు ప్రవక్తలను అన్యాయంగాహతమార్చేవారు. ఇంకా అవిధేయత చూపేవారు మరియు (అల్లాహ్ ఆజ్ఞలను) అతిక్రమించేవారు. [2:61 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- యూదులు అనేక అధర్మమైన పనులు మరియు పాపకార్యాలు చేయడం వలన, అనేక అబద్ధాలను కల్పించి, భూమిపై మితిమీరిన అరాచకాన్ని వ్యాపింపజేయడం వలన అల్లాహ్

వారిలో అసూయాద్వేషాల్ని మరియు శత్రుత్వాన్ని సృష్టించినాడు. అంతిమదినం వరకు వారేనాడూ ఎక్కువ కాలం అధికారం చలాయించేటంతటి బలవంతులుగా ఒకచోట నిలదొక్కుకోలేరు:

**"వారి మధ్యన మేము వైరమూ మరియు ద్వేషమూ ప్రళయదినం వరకూ ఉండేలా చేసాము. వారెప్పుడు యుద్ధాగ్నిని రగిలించినా, అల్లాహ్ దానిని ఆర్పి వేసినాడు. ఇంకా వారు భూమిలో కల్లోలాన్ని రేకెత్తిస్తూ పరిగెడుతున్నారు. మరియు అల్లాహ్ కల్లోలం రేకిత్తించేవారిని అస్సలు ఇష్టపడడు.** "[5:64 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం]

- యూదులు బలహీనులు మరియు ఒక జట్టుగా కలిసిమెలిసి ఉండలేరు, వారిలోని ప్రతి ఒక్కరూ విభిన్నమైన కోరికలు కలిగి ఉంటారు:

**"వారంతా ఏకమైనా మీతో (మైదానంలో) పోరాడలేరు. అయితే కోటలు గల పురములలో ఉండిగానీ, గోడల చాటున మాటేసి గానీ పోరాడగలరు. అసలు వాళ్ళ మధ్యనే తీవ్రమైన**

మనస్పర్థలున్నాయి. వాళ్ళు కలిసికట్టుగా ఉన్నారని నువ్వు అనుకుంటున్నావు. కాని వారి మనస్సులు పరస్పరం వేరు పడి ఉన్నాయి. వాళ్ళ ఈ దుస్థితికి కారణం వాళ్ళ తెలివి మాలినతనమే."[59:14 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- విశ్వాసులంటే యూదులు చూపినంతటి ద్వేషం ఇంకెవ్వరూ చూపలేరు. వారి దౌర్జన్యాల మరియు అరాచకాల వలన, యూదులు చావును అసహ్యించుకుంటారు. ఎందుకంటే, తమ పాపాలకు బదులుగా చావు తర్వాత చవిచూడబోయే శిక్షలకు వారు భయపడతారు:

"వారితో చెప్పు (ఓ ముహమ్మద్ ): 'ఓ యూదులారా ! ఇతర జనుల కంటే మీరే అల్లాహ్ కు ప్రియమైన వారన్నది మీ తలంపు అయితే, మీరు చావును కోరుకోండి. మీరు మీ వాదనలో సత్యవంతులే అయితే.'

వారు తమ చేజేతులా చేసుకున్న అకృత్యాల కారణంగా వారెన్నటికీ చావును కోరుకోరు. దుర్మార్గుల సంగతి అల్లాహ్ కు బాగా తెలుసు.[62:6-7 - ఖుర్ఆన్ ఆయతుల భావానువాదం ]

- యూదులు తమ అరాచకంలో, దౌర్జన్యంలో మరియు మార్గభ్రష్టత్వంలో కూరుకు పోయారు. ఋజుమార్గం వైపు వారిని తిరిగి తీసుకురావటానికి అల్లాహ్ వారి వద్దకు అనేక మంది ప్రవక్తలను మరియు సందేశహరులను పంపినాడు. వారిలో కొందరు ఆ ప్రవక్తలను విశ్వసించారు మరియు మరికొందరు విశ్వసించలేదు. ఆ విధంగా అల్లాహ్ వారి వద్దకు చివరిగా ఈసా అలైహిస్సలాంను పంపినాడు.

ఉసూల్అద్దీన్అల్ఇస్లామీ ,

షేఖ్ముహమ్మద్ఇబ్నె ఇబ్రాహీమ్అల్తువైజ్రీ